క్లుప్తంగా

ఐరావతంపై అయోధ్య రామయ్య



అప్పారావుపాళెంలో ఐరావత వాహనంపై ఊరేగుతున్న అయోధ్య రాముడు

ఆత్మకూరురూరల్: మండలంలోని అప్పారావు పాళెంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్స వాల్లో భాగంగా సోమవారం ఐరావత వాహ నంపై అయోధ్య రామయ్యకు భక్తులు గ్రామో త్సవం నిర్వహించారు. విశేష పుష్పాలంకర ణతో పుర వీధుల్లో ఊరేగిన స్వామికి భక్తులు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

భక్తి శ్రద్ధలతో చెన్నవకేశవ స్వామి కొలుపులు



చెన్నకేశవస్వామి విగ్రహాల ఊరేగింపు

కొండాపురం: మండలంలోని మర్రిగుంటలో కొలువైన అంకమ్మ తల్లికి పొంగళ్లు నిర్వహించి, పోతురాజు నేవైద్యాలు సర్పించారు. అనంతరం చెన్నవకేశవ స్వామికి భక్తిశ్రద్ధలతో భక్తులు కొలు పులను సోమవారం నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామ నడిబోడ్డు నుండి గ్రామ చివరిలో ఉన్న శిలలు వద్దకు ఊరేగింపుగా పొంగళ్లు తీసుకెళ్లి స్వామి వారి మొక్కులు తీర్చు కున్నారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

చేజర్ల (సోమశిల): అనంతసాగరం మండలంలో మంగళవారం నుంచి గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే కా ర్యాలయం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొం ది. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి 23, 24న మం డలంలోని కొత్తపల్లి సచివాలయ పరిధిలో, 26, 27 తేదీల్లో కామిరెడ్డిపాడు సచివాలయ పరిధిలో, 30, 31 తేదీల్లో రేవూరు సచివాలయం పరిధిలో సాయంత్రం 4.30 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు హాజరుకావాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ నటరాజ్

సంగం: రెండు, మూడు లే అవుట్లో నిర్మిస్తున్న జగనన్న కాలనీల నిర్మాణాలను వేగవంతం చే యాలని ఆత్మకూరు హౌసింగ్ డీఈ నటరాజ్ అన్నారు. సోమవారం ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టర్ మెట్టుకూరు వాసుదేవరెడ్డితో కలిసి ఆయన నిర్మాణాలను పరిశీలించి మాట్లాడుతూ సంగం మండలంలో నిర్మాణాలు ము మ్మరంగా సాగుతు న్నాయన్నారు. సంగం హౌసింగ్ ఏఈ కరిముల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

బీవీ సత్యనారాయణకు పరామర్శ



సత్యనారాయణను పరామర్శిస్తున్న మెట్టుకూరు

కలిగిరి: అనారోగ్యానికి గురైన వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకట సత్యనా రాయణను ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి సోమవారం పరామర్శించారు. పెద్దపాడులోని బొల్లినేని స్వగృహానికి సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డితో కలిసి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు మాలేపాటి వెం కటసుబ్బయ్య, మెట్టుకూరు అమరజీవిరెడ్డి, శ్రీని వాసులురెడ్డి, రమేష్, అవినాష్ ఉన్నారు.

ఫోరం ద్వారా న్యాయం

వింజమూరు(ఉదయగిరి): వినియోగదారుల హక్కులు కాపాడడమే ఆంధ్రప్రదేశ్ వినియోగదా రుల హక్కుల ఫోరం ఉదయగిరి నియోజకవర్గ లీగల్ అడ్వయిజర్ పి.బసిరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మండలానికి చెందిన మార్తుల ఓబుల్‌రెడ్డి కుమా రుడు నెల్లూరులో ఓ కార్పొరేట్ జూనియర్ కళాశా లలో 2022–23 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడి యట్ చేరి రూ.27 వేలు ఫీజు చెల్లించాడన్నారు. ఒక్కరోజు మాత్రమే కళాశాలకు హాజరయ్యా డన్నారు. కానీ వారికి ఫీజు తిరిగి ఇవ్వలేదన్నారు. కళాశాల చుట్టూ తిరిగి తిరిగి ఓబుల్‌రెడ్డి అలసి పోయి సీఆర్పీఎఫ్‌ను సంప్రదించారన్నారు. దీం తో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కె.తిరుపాలు, జిల్లా అ. ధ్యక్షుడు శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరంగారావుతో కళాశాల యాజమాన్యంతో మాట్లాడి ఓబుల్‌రెడ్డికి న్యాయం చేశామన్నారు.

వలంటీర్ల సేవలు స్ఫూర్తిదాయకం

• రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు



వలంటీర్లను సత్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమల్లో కీల కంగా వ్యవహరిస్తున్న వలంటీర్ల సేవలు స్ఫూర్తిదా యకమని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు అన్నారు. బోగోలు పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రె డ్డితో కలిసి బీద మస్తాన్‌రావు ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా వలంటీర్లను శాలు వాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినం దలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల మంది వలంటీర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. వీరిలో 50 శాతానికి పైచిలుకు మహిళా వలంటీర్లు ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేయడంలో వలంటీర్ల పాత్ర విశేషమైందని ప్రశంసించారు. కోవిడ్ సమ యంలో వలంటీర్లు అందించిన సేవలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. సొంత కుటుంబ సభ్యులు కూడా భయపడుతున్న సమయంలో వలంటీర్లు ధైరంగా కోవిడ్ బాధితులకు సేవలందిం చి వారికి అండగా నిలవడంతో పాటు కోవిడ్ కట్టడి లోనూ వారియర్లుగా మారారని అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పార్టీలకు అతీతంగా పేదలకు అందించడంలో వలంటీర్ల వ్యవస్థ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. వలంటీర్లు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా సేవాభావంతో సేవలందించి ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచారన్నారు. వలంటీర్ల వ్యవస్థ విజయవంతం కావడంతో మిగిలిన రాష్ట్రాలు కూడా వలంటీర్ల వ్యవస్థను అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ సారథులుగా వలంటీర్లు
– ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేయడంలో వలంటీర్లు సంక్షేమ వారథులుగా సరికొత్త చరిత్రను సృష్టించారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. వలంటీర్లను ఘనంగా సత్కరించిన అనంతరం ఎమ్మెల్యే పేరుపేరునా వలంటీర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు పథకాలు అందించడంతో పాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరి ష్కరించడం ప్రశంసనీయమని తెలిపారు. వలం టీర్లు ఇదే తర హాలో మరిన్ని సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, సర్పంచ్ పందిపాటి అనిత, నాయకులు మద్దిబోయిన వీరరఘు, తూపిరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం



వలంటీర్లకు అవార్డులు ప్రదానం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



ప్రశంసా పత్రాలు అందుకున్న వలంటీర్లతో అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆత్మకూరురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థలో ప్రధాన భూమిక పోషిస్తున్న వలంటీర్లు అందరికీ లబ్ధి దారులు అందరూ నిజంగా వందనం చేయాల్సిన అవ సరం ఉందని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని అప్పారావుపాళెం సచి వాలయంలో సోమవారం 11 మంది గ్రామ వలంటీ ర్లకు అవార్డులు ప్రదానం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచే స్తున్న వలంటీర్లు, భవిష్యత్‌లో తమ సేవలను మరింత మెరుగు పరుచుకుని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి మంచి పేరు తేవాలని తెలిపారు. అప్పా రావుపాళెం సచివాలయం నుంచి సేవా రత్న అవా ర్డుకు ఎంపికైన వలంటీరు కుదారి బ్రహ్మయ్యను ప్రత్యే కంగా అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మీ, తహసీల్దారు లక్ష్మీ నరసింహం , పంచాయతీ కార్యదర్శి నరసింహులు, సచివాలయ కన్వీనర్లు చంద్రా హజరత్‌నాయుడు, కొర్రపాటి పద్మ, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు ఎనలేనివి

సోమశిల(చేజర్ల): వలంటీర్ల సేవలు ఎనలేనివని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథిలా పనిచేస్తు న్నారని అనంతసాగరం ఎంపీపీ పెయ్యల సంపూ ర్ణమ్మ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్య క్రమం ఎంపీడీఓ ఏ మధుసూదన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సేవా దృక్పథంతో పనిచేస్తున్న వలంటీర్లను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. పేద ప్రజల దీవె నలు వలంటీర్లకు ఉంటాయన్నారు. గతంలో సం క్షేమ పథకాలు అందాలంటే చాలా కష్టంగా ఉండే దని, మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ఎవరి ప్రమేయం లేకుండా ఇంటి వద్దకే పథకాలు వలంటీర్ల ద్వారా అందుతు న్నాయన్నారు. సేవామిత్ర అవార్డులకు ఎంపికైన వారని సన్మానించి ప్రశంసా పత్రాలు అందిం చారు. అనంతసాగరం మండలంలోని బొమ్మ వరం, ఆమని చిరువెళ్ల సచివాలయాల్లో వలంటీ ర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్లు మురళి, సాయి దుర్గ, వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



అన్నవరం సచివాలయంలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రామాంజనేయులు

జలదంకి: ప్రతి ఇంటి తలుపు తట్టి, ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందజేసి వారి మోముల్లో చిరు నవ్వులు విరబూయిస్తున్న వలంటీర్ల సేవలు అభినంద నీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్య క్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి అన్నారు. సోమవారం అన్నవరం సచివాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. మాలకొండా రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవలం దిస్తున్న వలంటీర్ల రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ వలంటీర్ల సేవలను ప్రోత్సహిస్తూ వరుసగా మూడో ఏడాది ప్రతిభ చూపిన వలంటీర్లకు పురస్కారాలు అందించడం జరు గుతుందన్నారు. సేవావజ్రకు రూ.30 వేలు, సేవార త్నకు రూ.20 వేలు, సేవామిత్రకు రూ.10 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం వలంటీ ర్లకు శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అం దించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి రమేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వీఆర్వో శివకు మార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లు వారధులు

ఉదయగిరి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేసే వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధి వంటి వారని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, జెడ్పీటీసీ మోది రామాంజనేయులు యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని శకునాలపల్లి, తిరుమ లాపురం గ్రామ సచివాలయాల్లో వలంటీర్లకు వం దనం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. వలంటీరు వ్యవస్థ దేశానికే తలమానికమన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన లబ్ధిదారుడికి అందుతుందన్నారు. అనంతరం ఒకరికి సేవారత్న, 12 మందికి సేవామిత్ర పురస్కారాలు అందించి సన్మానించారు. ఈ కార్య క్రమంలో శకునాలపల్లి, పుల్లాయపల్లి సర్పంచ్‌లు కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, కల్లూరి శ్యామలా కృష్ణారెడ్డి, ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, ఈఓపీఆర్డీ మల్లికార్జున, ఈఓ నరసయ్య, కార్యదర్శులు కరీముల్లా, తేజ, వెంకటర మణ, మాజీ సర్పంచ్‌లు అంబటి సుబ్బారెడ్డి, బాలిబో యిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలకు వందనం

వరికుంటపాడు: వలంటీర్ల సేవలకు వందనమని వరి కుంటపాడు సర్పంచ్ కందిపోగు దిలీప్‌కుమార్ అన్నారు. గ్రామ సచివాలయంలో సోమవారం వలం టీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీ లకతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి వలం టీర్లు అందిస్తున్నారన్నారు. ఎంపీడీఓ విజయభాస్కర రావు, జూనియర్ సహాయకుడు రామకృష్ణారెడ్డి, వీఆర్వో శేషారెడ్డి, వీఏఏ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్లను సన్మానించి సత్కరిస్తున్న సర్పంచ్, ఎంపీడీఓ

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో టీడీపీ నాయకులు

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడులో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహావిష్కరణ సోమవారం రాత్రి జరిగింది. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి గూటూరు మురళీ కన్నబాబు, వేమన రామచం ద్రవు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీ యార్ విగ్రహాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్రతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధ్య క్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెం కట రామారావు, కురుగొండ్ల రామకృష్ణ, కంభం విజయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

కొండాపురం: మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డు అనురాధ అధ్యక్షతన మంగళవారం నిర్వ హిస్తున్నట్లు జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధి కారులు పాల్గొనాలని తెలిపారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

చేజర్ల: మండలంలోని మాముడూరు, ఆదూరుపల్లి ఆధార్ నమోదు కేంద్రాల్లో ఆధార్ ప్రత్యేక క్యాం పులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ విజయలలిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23, 24, 25, 30, 31 తేదీల్లో ఈ క్యాంపులు ఉంటా యన్నారు. సచివాలయానికి ఆధార్ కిట్లను తరలిం చి ఎక్కువ మొత్తంలో డాక్యుమెంట్ అప్‌డేట్, ఇతర ఆధార్ సర్వీసులు చేయాలన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోండి

జలదంకి: మండల ప్రజలు సచివాయాల్లో ఏర్పా టు చేసిన ఆధార్ నమోదు కేంద్రాల్లో ఆధార్ అప్ డేట్ చేయించుకోవాలని ఎంపీడీఓ శ్రీధర్‌బాబు సోమవారం తెలిపారు. ఈ నెల 23, 24, 25, 30, 31 తేదీల్లో సచివాలయాల్లో ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. 23న జలదంకి, చినక్రాక సచివాలయాల్లో, 24న బ్రాహ్మణక్రాక, గట్టుపల్లి సచివాలయాల్లో, 25న చామదల, కమ్మ వారిపాళెం, అన్నవరం సచివాలయాల్లో, 30 సోమవరప్పాడు, బోడవరం, 31న జమ్మలపాళెం, కేశవరం సచివాలయాల్లో ఆధార్ నమోదు కేం ద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


డీఎల్‌డీఓ ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ కనకదుర్గాభవాని

అల్లూరు: మండలంలోని ఇస్కపల్లి సచివాలయా లు–1, 2లను కావలి డీఎల్‌డీఓ కనకదుర్గాభవాని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచి వాలయ సిబ్బంది హాజరు పట్టీని, ప్రజలకు అంది స్తున్న సేవల రికార్డులను పరిశీలించారు. ఆధార్ అప్‌డేట్ స్పెషల్ డ్రైవ్, నాడు–నేడు, మత్స్యకార భరోసా, హౌసింగ్, ఆయుష్మాన్ భారత్ పథకాల పురోగతిపై ఆరా తీశారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదా రుడికి ప్రభుత్వ పథకాలు అందాలన్నారు.

రెండు లారీలు ఢీకొని ఇద్దరికి గాయాలు



జాతీయ రహదారి పక్కన పడిపోయిన ఐరన్‌ఓర్ లారీ

మర్రిపాడు (ఆత్మకూరురూరల్): ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొనడంతో ఇద్దరు డ్రైవ ర్లకు స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటన మం డలంలోని పొంగూరుకండ్రిక సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజా మున జరిగింది. బళ్లారి నుంచి కృష్ణపట్నంకు ఐరన్ ఓర్‌తో వెళ్తున్న లారీడ్రైవర్ నిద్రమత్తులో కృష్ణపట ్నం నుంచి బళ్లారి వైపు వెళ్తున్న బొగ్గు లారీని ఢీకొట్టి అదుపుతప్పి ముళ్లచెట్లలో బోల్తాపడింది. ఈ ఘట నలో స్వల్పంగా గాయపడిన లారీడ్రైవర్లను ఆత్మ కూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మర్రిపా డు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్యామిలీ వైద్యసేవలు

వరికుంటపాడు: మండలంలోని గొల్లపల్లెలో వైద్యా ధికారిణి ఆయేషా సోమవారం 52 మంది రోగు లకు ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు అందించారు. ఆమె వివిధ రకాల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం మాట్లా డుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్య, ఆశ, కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబా టులో ఉంటాయన్నారు.

ప్రతీ కుటుంబానికి పథకాలు అందాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదు
- జగనన్న కాలనీల్లో నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది. అజెండాలోని అంశాలపై చర్చించిన అనంతరం శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, అప రిష్కృతంగా ఉన్న సమస్యలపై సమీక్షించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథ కాలు అందేలా అధికారులు నిర్మాణాత్మకంగా పని చేయాలని సూచించారు. చిన్నచిన్న సాంకేతిక సమ స్యలు, శాఖాపరమైన కారణాలతో లబ్ధిదారులకు పథకాలు అందించడంలో జాప్యం చేయకుండా సకా లంలో పథకాలు అందించాలన్నారు. సాంకేతిక సమ స్యలు ఏవైనా ఎదురైతే సంబంధిత శాఖల అధి కారులతో సమన్వయం చేసుకుని సమస్యను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. లబ్ధిదా రులకు సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సచివాలయాల్లో కూడా మెరుగైన సేవలు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచిం చారు. అదే విధంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేయాల న్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సర ఫరా చేపట్టాలని సూచించారు. జగనన్న కాలనీల్లో నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, తహసీల్దార్ హేమంత్, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం

• ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్లూరులోని పల్లిపాడు కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి గత నాలుగేళ్లలో ప్రభుత్వం పథకాల రూపంలో ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ పాలకులకు కేవలం ఎన్నికల ముందు మాత్రమే ప్రజలు గుర్తుకు వచ్చేవారన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. కేవలం ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే టీడీపీ ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలతో మమేకమై, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామ న్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను మోసం చేసి, అవినీతి, అక్రమాలకు పాల్పడిన చంద్రబాబు, లోకేష్ ప్రస్తుతం ప్రజా సమస్యలపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, చెంతాటి శ్రీనివాసులు, సుధ, దైవాదీనం , సాధిక్‌రెడ్డి, పి రాజేష్, మునిరాజ్, ఎం శ్రీనివాసుల రెడ్డి, కరుణాకర్, భాస్కర్ పాల్గొన్నారు.


238 మంది దివ్యాంగుల ఉపకరణాలకు నమోదు



శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

ఆత్మకూరు: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చొరవతో ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం (ఏడీఎఫ్) సహకా రంతో సోమవారం ఆత్మకూరులో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరంలో 238 మందికి దివ్యాంగులు ఉపకరణాల కోసం నమోదు చేసుకున్నట్లు డిసేబుల్ వెల్ఫేర్ అధికారి ఎస్ అక్బర్ ఆలీ తెలిపారు. పలువురు దివ్యాంగులను పరీక్షించి వారికి కావాల్సిన పరికరాలను గుర్తించేం దుకు ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అలింకో కం పెనీ సిబ్బంది దివ్యాంగులకు కావాల్సిన పరికరాల కొలతలను తీసుకున్నారు. మోటార్ కలిగిన వీల్ చైర్స్, హ్యాండ్ స్టిక్స్, ఫోల్డింగ్ వీల్‌చైర్స్, వాకింగ్ స్టిక్స్, హియ రింగ్ మిషన్లు, వీల్‌చైర్ కమోడ్, ట్రైసైకిల్, కన్వర్షనల్ రైట్ హ్యాండ్ డ్రైవ్ తదితర ఉపకరణాలు కావాల్సినట్లు గుర్తించి నమోదు చేసుకున్నారు. పలువురు నాయ కులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు, వారితో వచ్చిన సహా యకులకు ఆరోగ్య సిబ్బంది తదితర వారందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. శిబిరంలో పాల్గొనేం దుకు వచ్చిన నడవలేని వారి కోసం మున్సిపల్ కమి షనర్ నాగేశ్వరరావు చొరవతో తాత్కాలికంగా ఐదు ట్రైసైకిళ్ల ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బంది, ఆర్ఐ ఖాసీం, ఏఈ ప్రసాద్ దివ్యాంగులను స్వయంగా ట్రైసై కిళ్లలో వారిని శిబిరం వద్దకు తరలించేందుకు సహకరిం చారు. ఆత్మకూరు సీహెచ్‌సీ డాక్టర్ అస్మా, వైద్య సిబ్బం ది, ఏఎన్ఎం శిబిరంలో పాల్గొని దివ్యాంగులకు కావా ల్సిన మందులు అందజేస్తూ సహకరించారు. ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాముడూరు సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్క ర్‌రెడ్డి, ఐవీ రమణారెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్, మునిరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి

వింజమూరు (ఉదయగిరి): మండల అభివృద్ధికి అం దరూ సమష్టిగా కృషిచేయాలని జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీపీ ఇనగ లూరు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి నేపథ్యంలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలన్నారు. గ్రామాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజాప్రతినిధులు వాటిని పరిష్కరిం చాలన్నారు. మండల స్థాయి అధికారులు తమ శాఖల గురించి, అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. ఏ.కిస్తీపురంలో మంజూరైన పనులు త్వరగా చేప ట్టాలని సభ్యులు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని ప్రశ్నించారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు.

టాన్స్‌కో, వెటర్నిటీ అధికారులు గైర్హాజరు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ హాజరుకావాల్సి ఉండగా ట్రాన్స్‌కో, పశుసంవర్ధక శాఖ అధికారులు గైర్హాజ రయ్యారు. మండలంలో సరిగా పశువైద్యం అందడం లేదని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ఎంపీడీఓ ప్రస న్నకుమారి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సోమశిల రోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణ



ఆత్మకూరు సోమశిల రోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఎస్సై, సిబ్బంది

ఆత్మకూరు: పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటర్‌లో నిత్యం వాహనాలు రద్దీతో ట్రాఫిక్ సమస్యలు ఎదుర వుతుండేది. డీఎస్పీ ఎన్.కోటారెడ్డి, ఎస్సై ఎం.శివశంక ర్‌రావు, మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఇటీవల పరిశీలించి పలు సూచనలు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. సోమవారం ఎస్సై శివశంకర్‌రావు సిబ్బం దితో కలిసి సోమశిల రోడ్డు సెంటర్‌లో దుకాణాల ఎదుట బోర్డులు, వ్యాపార వస్తువులు లేకుండా వారితో మాట్లాడి తొలగించారు. ఆటోవాలాలు క్రమపద్ధతిలో ఆటోలను స్టాండ్‌లో పెట్టుకొనేలా చేశారు. దీంతో ప్రయాణికులకు సులభతరంగా వాహనాల్లో ఎక్కేం దుకు వెసులుబాటు కలిగింది.

చంద్రాకు ప్రముఖుల పరామర్శ

వరికుంటపాడు: మండలంలోని పామూరుపల్లికి చెం దిన మండల సీనియర్ రాజకీయ నాయకుడు చంద్రా ఉమామహేశ్వరరావును సోమవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఇటీవల ఆయన తల్లి సుభద్రమ్మ మరణించడంతో సోమవారం జరిగిన ఉత్తరక్రియలకు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని రామారావు, కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి.చెం చలబాబుయాదవ్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ ఆం ద్రా నాగిరెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఆంధ్రా బాలగురవారెడ్డి, చంద్రా మధుసూదన్‌రావు, దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పాముల రమణయ్య, తదితరులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.